www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 29 డిసెంబర్ 2022
5
చిత్తూరు



నేడు మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి- కార్వేటినగరం: మామిడి రైతులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నేడు గురువారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జీడీనెల్లూరు ఉద్యానశాఖ అధికారి లోకేష్ అన్నారు. బుధవారం వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల సముదాయ ఆవరణంలో వ్యవసాయ కార్యాలయం ఆవరణంలో గురువారం ఉదయం 10 గంటలకు మామిడిలో పూత, పిందెదశలో చేపట్టాల్సిన సస్యరక్షణపై మామిడి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు విధిగా పాల్గొని మామిడి సాగులో చేపట్టాల్సిన మెళుకువలను నేర్చుకోవాలని కోరారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై 'పోరు'

- సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- కార్మిక చైతన్య యాత్రలో వక్తల ఉద్ఘాటన

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్, పలమనేరు, కుప్పం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను తీవ్రతరం చేయనున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్ తెలిపారు. తిరుపతిలో రెండేళ్లుగా నిరవధికంగా చేస్తున్న టిటిడి ఫారెస్టు కార్మికుల రిలేదీక్షను ప్రత్యేక అజెండాగా సిఐటియు రాష్ట్ర మహాసభల్లో చర్చించనున్నట్లు చెప్పారు. జనవరి 2-4తేదీల్లో భీమవరంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కుప్పం నుంచి బుధవారం ఉదయం కార్మికచైతన్య యాత్రను సిఐటియు రాష్ట్ర నాయకులు అజయ్‌కుమార్, కె.అజయ్‌కుమార్, దయా రమాదేవి జెండా ఊపి ప్రారంభించారు. కుప్పం, వి.కోట, పలమనేరు, చిత్తూరుల్లో జరిగిన యాత్రలో రాష్ట్ర నేతలు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలను రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. ఉద్యమాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమని, ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలనిపిలుపునిచ్చారు. చిత్తూరులో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేంద్రన్, చైతన్య, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, నాయకులు శివ, ప్రసాద్, ఆటో ప్రసాద్ పాల్గొన్నారు.

కుప్పంలో... అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారి వర్కర్లపై వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను లేబర్ కోడ్స్ పేరుతో ఉక్కుపాదం మోపి అణచివేస్తున్నారన్నారు. హక్కుల పరిరక్షణను కాలరాస్తున్నారన్నారు. పక్కదారి మళ్లించిన బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్‌ను కార్మికుల శ్రేయస్సుకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రూ.25వేల కోట్ల పెట్టుబడులతో నెల్లూరు జిల్లాలో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని జెన్‌కోకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి, ప్రతాప్, బాలాజీ, ప్రమీల, లలిత, సరళ, కస్తూరి, డేవిడ్‌కుమార్ పాల్గొన్నారు.



కుప్పంలో జీపు జాతాను ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్

వి.కోటలో...కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు రాష్ట్ర నాయకురాలు దయ రమాదేవి డిమాండ్ చేశారు. నిత్యవసర, పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, శ్యామల, జీవిత పాల్గొన్నారు.

పలమనేరులో... చర్చి ఎదురుగా యాత్రకు స్వాగతం పలికారు. వక్తలు మాట్లాడుతూ ఎవరైనా మంచి భోజనం చేయాలన్నా తినలేని దౌర్భాగ్య పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఎవరైనా సాయం చేస్తారని పేదలు ఎదురుచూస్తున్న తరుణంలో ఎర్రజెండా ఒకటి ఉందని జాతాను రాష్ట్ర నలుమూలల ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, శంకర్, జయచంద్ర పాల్గొన్నారు.

కార్మిక చైతన్య యాత్ర డిమాండ్లు

- లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.
- కార్మికులందరికీ కనీస వేతనం నెలకు 26వేలు అమలు చేయాలి.
- కార్మికులందరికీ బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ చెల్లించాలి.
- స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలి. సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీని అమలు చేయాలి.
- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం బోర్డు కార్యకలాపాలు పునరుద్ధరించాలి.
- హమాలి, ఆటో, ప్రైవేట్, ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమగ్ర చట్టం చేయాలి.
- కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి
- విశాఖ స్టీల్ తో సహా కోర్టులు, రైలు, విద్యుత్ రంగాలను అమ్మటాన్ని అడ్డుకుందాం.
- మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదాం.
- నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అరికట్టాలి.



చిత్తూరులో..

నేర నిరూపనలో 98 శాతం వృద్ధిరేటు

- సైబర్ నేరాలపై అవగాహన
- ప్రతి పోలీసుస్టేషన్‌లో టూవే సిసి కెమెరాలు
- రోడ్డు ప్రమాదాలు తగ్గాయి
- వార్షిక నివేదికలో జిల్లా ఎస్‌పి



2022 పోలీస్‌శాఖ నివేధికను తెలియజేస్తున్న ఎస్‌పి రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

2022లో నేరాల సంఖ్య తగ్గిందని, జిల్లాలో శాంతి భద్రతలు కాపాడంలో సిసి కెమెరాల పాత్ర కీలకంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానంతో నేర నిరూపనలో 98శాతం వృద్ధిరేటు సాధించిన్నట్లు జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2022 ఏడాదిలో పోలీస్‌శాఖ సాధించిన విషయాలను తెలియజేశారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో ఏర్పాటు చేసి టూవే సిసి కెమెరాల ద్వారా జిల్లా కమాండ్ కంట్రోల్ రూం నుండీ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాదిలో 760 వాహనాలను వేలం వేశారని, ఎస్‌ఈబి దాడులతో అక్రమార్కులపై ఉక్కుపాదం మోపి మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ పెరుమాళ్‌పై పీడి యాక్టు నమోదు చేసినట్లు తెలిపారు.

డయిల్ 100...

ఈ ఏడాదిలో డయిల్ 100కు 6,504 కాల్స్‌లో దాడులు 134, కిడ్నాఫ్ -2, హత్యలు -3, హత్యాయత్నం -07, సూసైడ్ 44, కుటుంబ సభ్యులమధ్య తగాదాలు, స్త్రీల పట్ల నేరాలలు 2005, ఆస్తి తగాదాలు 116, పేకాట, ఇసుక అక్రమరవాణా 202 వచ్చాయి. వీటిలో 281 కాల్స్‌పై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ అర్ధరాత్రి శివకుమార్ అనే వ్యక్తి డైల్ 100కు కాల్ చేసి తన భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుప్పం రైల్వేస్టేషన్ నుండీ ఫోన్ చేశాడు. సమాచారం అందుకున్న కానిస్టేబుల్ రెండు నిమిషాల్లో రైల్వేస్టేషన్ చేరుకొని శివకుమార్‌ను కాపాడాడు.

ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం..

జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు పోలీస్‌శాఖ 2022లో 22 కేసులు నమోదు చేసింది. 98మంది స్మగ్లర్లు, కూలీలు, మేస్త్రీలన అదుపులోకి తీసుకున్నారు. 15,771 కేజీల బరువు గల 745 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.9కోట్లు ఉంటుంది. మోస్ట్ వాంటెడ్ అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ పెరుమాళ్‌పై పీడియాక్టు ప్రయోగించారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

ఇసుక అక్రమరవాణాపై దాడులు నిర్వహించి 166 మందిని అదుపులోకి తీసుకున్నారు. 139 అక్రమ ఇసుకరవాణా కేసులు 2022లో నమోదు చేశారు. 162 ట్రాక్టర్లు, 5 లారీలు, 1 టిప్పర్ సీజ్ చేసి 1225.5 టన్నుల ఇసుక స్వాధీనం చేసుకున్నారు.

ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయండి

నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:


జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్లనిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ పురోగతిపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో బుధవారం వీడియో సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. వార్డులవారీగా ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్లనిర్మాణాలు నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయించాలన్నారు. ప్రధానంగా ఇంకా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. పునాదులు పూర్తి చేసిన వారు సత్వరం మిగిలిన పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇతర వస్తువులతో పాటు మేస్త్రీలు, కూలీలను సమకూర్చి... ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలన్నారు. మేస్త్రీలు, కూలీలు రోజూ పనులకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలన్నారు. రోజువారి, వారాంతపు లక్ష్యాలను కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా, చిత్తశుద్ధితో పనిచేయాలని వార్డు కార్యదర్శులు, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, వార్డు అమినిటీ కార్యదర్శులు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న నగర కమీషనర్

సమస్యలు గుర్తించేందుకే..

గడపగడపకు మన ప్రభుత్వం: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం చిత్తూరు రూరల్ మండలం దిగుమసపల్లి సచివాలయం దిగువ కండ్రిగ కాలనీ నుంచి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్స్‌తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సిసి రోడ్, డ్రైనేజ్, ఎలక్ట్రిక్ పోల్స్, స్ట్రీట్ లైట్స్, తాగునీరు లేవని పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. అనంతరం సచివాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి ఈసమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాబు, బిఎన్నార్‌పేట సర్పంచ్ త్యాగరాజు, జడ్పిటిసి బాబు నాయుడు, సర్పంచులు అమర్నాథరెడ్డి, భాస్కర్, వైస్ సర్పంచ్ కిరణ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు

రాగిమాను పెంట విద్యార్థులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని రాగిమాను పెంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు సుజాత తెలిపారు. హెచ్‌ఎం సుజాత మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న దుర్గాప్రసాద్, అరవింద్, సౌజన్య, సంధ్య, శతి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలకు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 29న అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం ఏపీ మోడల్ స్కూల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గురుప్రసాద్, విద్యార్థులను అభినందించారు.




స్పందన అర్జీలకు సత్వరం చర్యలు చేపట్టండి

3 నుండి 9 వరకు పింఛన్ల పెంపు ఉత్సవాల నిర్వహణ

1 నుండి ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరు అమలు : డిఆర్‌ఓ


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వరం చర్యలు చేపట్టాలని డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా సచి వాలయం లోని సమావేశపు మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన, గడపగడపకు మన ప్రభుత్వం, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది హాజరు, ఇతర సంబంధిత అంశాలపై ఎంపీడీఓలు, తహశీల్దార్లు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ స్పందన ద్వారా అందిన అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపరాదన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు మంజూరు చేసే సర్టిఫికెట్‌ల మంజూరుకు సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. జనవరి 3 నుండి 9వతేదీ వరకు పింఛన్ల పెంపు ఉత్సవాల నిర్వహణ జరుగుతుందని అన్నారు. అలాగే 1వ తేదీ నుండి ఉద్యోగస్తులు అందరికీ ముఖ ఆధారిత హాజరు అమలు కావడం జరుగుతుందని, ఈ హాజరు ప్రక్రియను పర్యవేక్షించేందుకు నోడల్ అధికారిని కూడా నియామకం చేయడం జరుగుతుందన్నారు. సచివాలయాల సిబ్బంది పనితీరును జిల్లా అధికారులు తనిఖీలలో భాగంగా పరిశీలించడం జరుగుతున్నదని అర్హత కలిగిన వారికి ప్రొబేషన్ డిక్లరేషన్‌కి సంబంధించి ప్రతిపాదనలను సంబంధిత శాఖల ద్వారా పంపాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు ఆర్డీఓ రేణుక, జెడ్పి సీఈవో ప్రభాకర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, డీఆర్డీఏ పీడీ తులసి, సిపిఓ ఉమాదేవి, జిల్లా సిరికల్చర్ అధికారి శోభారాణి, డిఎస్‌ఓ శంకరన్, బీసీ సంక్షేమశాఖ అధికారి రబ్బానీబాషా, సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్యలక్ష్మీ, ఎస్‌ఈ ట్రాన్స్‌కో శ్రీహరి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిఆర్‌ఓ రాజశేఖర్

కానిస్టేబుల్ పరీక్షలపై మాక్‌డ్రిల్



కానిస్టేబుల్ వ్రాత పరీక్ష మాక్‌డ్రిల్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ఐ నియామకాల భాగంలో ప్రిలిమ్స్ పరీక్ష విధానంపై సుమారు 150మంది అభ్యర్థులకు మాక్ పరీక్ష నిర్వహణ బుధవారం ఆర్‌ఆర్ గార్డన్స్‌లో నిర్వహించారు. జిల్లాలోని అభ్యర్థుల కొరకు సమయం కూడా తక్కువ ఉన్నందున, అభ్యర్థులు ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల వారు కావడం, వారికి మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రిలిమ్స్ పరీక్ష విధానం గురించి అభ్యర్థులను చైతన్య పరచడానికి మరింత ప్రోత్సాహించుటకు ఈ మాక్ పరీక్ష నిర్వహించామని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీసు నియామకాలు విడుదల చేసిన విషయం విధితమే. అందులో భాగంగా జిల్లాలోని అభ్యర్థులకు రాతపరీక్షకు ఎలా చదువుకోవాలి, దేహదారుడ్య పరీక్షకు ఎలా సిద్ధమవ్వాలనే దానిపై ఇటీవల ఒక అవగాహన సదస్సును నిర్వహించారు. అభ్యర్థులందరూ తక్కువ సమయం ఉన్నందున ఏకాగ్రతతో చదువుకొని వారు అనుకున్న ఉద్యోగానికి అర్హత పొంది ఉన్నత స్థాయికి చేరాలన్నారు. చిత్తూరు పట్టణంలోని విసిఆర్ డిగ్రీ కాలేజీలో సుమారు 150 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ఐ నియామకాలలో భాగమైన మొదటి దశ ప్రిలిమ్స్ పరీక్ష గురించిన ఒక మాక్ పరీక్ష నిర్వహించారు. ఇందులో అభ్యర్థులు అందరు ఎంతో ఉత్తేజంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ ఉద్యోగ నియామక సమయంలో కొంతమంది మీకు ఉద్యోగం ఆశ చూపించి మీరు కొంత డబ్బు కడితే మీకు ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేయవచ్చు అని, కావున ఎవరు ఇలాంటి మోసాలకు బలి కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుపుతామని, ఇలాంటి వ్యక్తులు ఎవరైనా మీకు గానీ మీకు తెలిసిన వారికి గాని మోసం చేయాలని చూస్తే వెంటనే డయల్ 100కు లేదా చిత్తూరు పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005కు తెలపాలని సూచించారు. చిత్తూరు అడిషనల్ డిఎస్‌పి శ్రీనివాసమూర్తి, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, పట్టణ సిఐలు, పట్టణ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు: జెడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి- వికోట: రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్మమని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పెద్ద భర్నేపల్లి సచివాలయ పరిధిలోని కమ్మేపల్లి పెద్ద బర్నేపల్లి ఆదినేపల్లి గ్రామాల్లోని ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారుల ఇంటి తలుపుతట్టి ప్రభుత్వం ఫలాలు పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుండడం అభినందనీయమని అన్నారు. విద్యతోనే అభివద్ధి సాధ్యమన్న విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి ప్రాథమిక దశలోని విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయిలో సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పింఛన్లను తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అర్హులైన ప్రతిఒక్కరికీ యథావిధిగా పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరివెంట ఎంపీపీ యువరాజ్ పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీడీవో బాలాజీ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ పోయిందా...

ఛాట్‌బుట్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల కోసం 'ఛాట్‌బుట్' సేవలను గురువారం జిల్లా ఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి. ప్రారంభించారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకుండా కేవలం వాట్సాప్ మేసేజీతో చిత్తూరు జిల్లా పరిధిలో చోరీ/ మిస్ అయిన సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈసేవలతో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలకు సేవలు మరింత సులువుగా ఉంటుంది.

ఛాట్‌బుట్‌లో ఇలా ఫిర్యాదు చేయాలి...

మొబైల్ పోగొట్టుకున్న వారు ముందుగా 9440900004 నంబర్ వాట్సాప్‌కు హాయ్, లేదా హెల్ప్ అని పంపాలి. తర్వాత వెనువెంటనే వెల్‌కంటూ చిత్తూరు పోలీస్ పేరున ఒక లింకు హెచ్, హెల్ప్ అని పంపిన మొబైల్‌కు వస్తుంది. ఆలింకులో గూగుల్ ఫార్మట్ ఓపెన్ అవుతుంది. ఆ వివరాలను పూరించాలి. డిస్ట్రిక్ట్, పేరు, వయస్సు, తండ్రి, చిరునామా, కాంటాక్టింగ్ నంబర్, మిస్సయిన మొబైల్ మోడల్ ఐఎంఈఐ నంబర్, మిస్ అయిన ప్లేస్ వివరాలను సబ్మిట్ చేసిన వెంటనే కంప్లైంట్ లాడ్జి అవుతుంది. ఛాట్‌బుట్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఫోన్ చోరీకి గురైన, మిస్ అయినా వెంటనే వాట్సాప్ నంబర్ 9440900004 కు మెసేజీ పంపాలని జిల్లా ఎస్పీ చిత్తూరు జిల్లా ప్రజలను కోరారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



మంటలను ఆర్పి చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలంలో చెన్నై నుంచి బెంగళూరుకు వెళుతున్న గ్యాస్ పైప్‌లైన్ గ్రామాలపై పోతున్న రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఓసీఎల్ సీనియర్ ఆపరేషన్ మేనేజర్ బలరామన్, ఎన్డీఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ చంద్రపాండే తెలిపారు. బుధవారం ఆముదాల గ్రామంలో నగరి ఆర్డీఓ సుజన, తహశీల్దార్ బాబు సమీక్షంలో గ్యాస్‌లైన్ పోతున్న భూముల్లో గ్యాస్ లీకేజ్ అయితే ఎలాంటి చర్యలు తీసుకోవాలని వారు చేసి చూపించారు. ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోతున్న సమయంలో ఎవరికి ఫిర్యాదు చేయాలి, అగ్నిమాపక దళం సిబ్బంది మండుతున్న అగ్ని ఎలా ఆర్పుతారో వారు చేసి చూపించారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ లీకేజీ ప్రమాదంలో జరిగే సమయంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై క్లుప్తంగా వివరించారు. గ్యాస్‌లైన్ లీకేజ్ అయితే 200మీటర్ల దూరం ఎవరు ఉండకూడదని, వెంటనే ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు ఫోన్ చేయాలని సూచించారు. గ్యాస్‌లైన్ లీకేజీ అవుతున్న స్థలంలో ఎలాంటి ఆపదలు వస్తాయి, వచ్చిన వారిని ఎలా కాపాడుకోవాలని రైతులకు ప్రజలను డెమో ద్వారా అవగాహన కల్పించారు. గ్యాస్ లైన్ పోతున్న భూమిపై ఇల్లు, చెట్లు వంటివి ఏది జరగరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి కరుణాకర్, అసిస్టెంట్ మేనేజర్ రఘు వంశీ, ఐఓసిఎల్, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి- సోమల : సదుం మండలం చెరుకువారిపల్లె పంచాయతీ పరిసర ప్రాంతాలలో ఏనుగుల మంద పంట పొలాలపై దాడులు చేస్తూ రైతులకు తీవ్రనష్టాన్ని మిగుల్చుతున్నాయి. నల్లరాళ్లపల్లెకు చెందిన రామచంద్రయ్య అనే రైతు ఒకటిన్నర ఎకరా విస్తీర్ణంలో సాగుచేసిన చెరకు పంటపై ఏనుగుల మంద దాడి చేసి పంట మొత్తం ధ్వంసం చేశాయి. అటవీ ప్రాంతంలో నుంచి రాత్రివేళల్లో అటవీ సమీప పంట పొలాలపై ఏనుగుల మంద దాడి చేస్తూ రైతులకు కంటనీరు తెప్పిస్తున్నాయి. జోగివారిపల్లి పంచాయతీ బత్తలవారిపల్లెలోని ఐరాల బండ ప్రాంతం నుంచి ఏనుగులు సంచరిస్తూ నిత్యం పంట పొలాల వైపు వస్తూ తీవ్ర-నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. అటవీశాఖ వారు సంఘటన స్థలం వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.



ఏనుగులు ధ్వంసం చేసిన చెరకు తోట

పిల్లల బంగారు భవిష్యత్‌కు పెద్దపీట


కార్వేటినగరంలో..

ప్రజాశక్తి- కార్వేటినగరం: పిల్లల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం మండలంలోని 12 పాఠశాలల్లో 8వ తగరతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పేదపిల్లలకు ఉన్నత విద్య అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ముందుసాగాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ కుమార్, ఎంపీడీఓ మోహన్ మురళి, సర్పంచులు, ఎంపీటీసీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: సదుం మండలం బూరగమంద జెడ్పి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబులను యువనాయకుడు సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకే ప్రభుత్వం బైజూస్ కంపెనీతో ఒప్పందం చేసుకొని ట్యాబుల ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అడుగులు వేస్తోందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీటీసీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు, హెచ్ఎం సుమతి, పాఠశాల కమిటీ చైర్మన్ గణేష్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మండలంలోని పలు జడ్పీ, ప్రాథమికోన్నత పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రజాప్రతినిధులు ట్యాబులను పంపిణీ చేశారు. కందూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో, తుగడం వారి పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో, కందూరు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో, వడ్డీ పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ట్యాబులను పంపిణీ చేశారు. సర్పంచులు బాష మసూద్, జయరాం, రెడ్డప్ప, ఎంపీపీ ఈశ్వరయ్య, వైస్ఎంపీపీ ప్రభాకర, ఎంపీటీసీ నాగభూషణం, పాఠశాల కమిటీ చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పూతలపట్టులో..

రామకుప్పం: మండల పరిధిలోని విజలాపురం కస్తూరిబా స్కూల్, రామకుప్పం ఉన్నత పాఠాలల్లో విద్యార్థులకు ట్యాబులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, కుందనందనరెడ్డి, ఎంఈఓ మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పెద్దపంజాణిలో..

వెదురుకుప్పం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ సాఫ్ట్‌వేర్ కలిగిన ట్యాబులను ప్రధానోపాధ్యాయులు పి. వెంకట రమణారెడ్డి అధ్యక్షతన ఎస్ఎంసి చైర్మన్ మునికృష్ణయ్య అందజేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి రమణ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ శిల్పా రామయ్య, పేట ధనుంజయ రెడ్డి, కామసాని పద్మనాభరెడ్డి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: మండలంలోని 11ఉన్నత పాఠశాల విద్యార్థులకు 544 ట్యాబులను ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు బుధవారం పి.కొత్తకోట హైస్కూల్లో పంపిణీ చేశారు. విద్యతోనే గ్రామాల అభివద్ధి చెందుతాయని ఉద్దేశంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేస్తున్నాడని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. కార్యక్రమంలో పెనుగొండ వైసీపీ పరిశీలకు తలుపులపల్లి బాబురెడ్డి, సర్పంచులు పద్మజారాణి, ఎంఎస్ మనీ మాస్లమని, ప్రవీణ్ కుమార్, భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: బుధవారం మండలంలోని రాజుపల్లి, కోగిలేరు మొదలగు ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ రమేష్ బాబు ట్యాబ్లు పంపిణీ చేశారు. నాయకులు తమ్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, హెచ్ఎం రాజు, ఉపాధ్యాయులు బసంతి, లలితమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థులకు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ ట్యాబులు పంపిణీ చేశారు.


సోమలలో..


వెదురుకుప్పంలో..


బైరెడ్డిపల్లిలో..

జనరల్ న్యూస్

చెరువు కట్టపై ముళ్లకంపలు తొలగింపు


చెరువు కట్టపై శ్రమదానం చేస్తున్న దళితులు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: శ్రమదానంతో చెరువు కట్ట రోడ్డుపై ఇరువైపుల వున్న ముల్ల కంప చెట్లను తొలగించడంతో వాహనదారుల రాకపోకలు మార్గం సుగమం అయ్యింది. గత కొన్ని రోజులుగా రాజకీయ నేతలు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన గంగాధర నెల్లూరు పెద్దచెరువు కట్టపై ముళ్ళకంపలు తొలగించకపోవడంతో అవి పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోయారు. దీంతో బుధవారం మండలంలోని కె.వెంకటాపురం దళితవాడకు చెందిన సింధూర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో వెంకటాపురంకు చెందిన దళితులు, కె.నాశంపల్లెకు చెందిన ఎస్టీలు 60 మంది ప్రజలు కలిసి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానం చేసి ముళ్ల కంపలను తొలగించారు. వాహనదారులకు, నడిచి వెళ్లే ప్రజలకు సౌకర్యం కలిగించారు. శ్రమదానం చేసిన యువకులను సర్పంచ్ నీలావతి సుధాకర్ నాయుడు, మండల టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ నాయుడు, చిత్తూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కేతినేని లోకేష్ నాయుడు, గ్యాస్ రెడ్డెప్ప నాయుడులతో పాటు పలువురు స్థానిక ప్రజలు అభినందించారు.

నెల్లిమందలో పశువైద్యశిబిరం



ప్రజాశక్తి- సోమల: మండలంలోని నెల్లిమంద గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. 90 పశువులకు పిడుదుల నివారణ మందు స్ప్రే చేశారు. 15 పశువులకు నటల నివారణ మందును అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని చందన ప్రియ మాట్లాడుతూ పశువుల యజమానులు తమ పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తమ పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే వైద్యసిబ్బందిని సంప్రదించి మెరుగైన చికిత్స అందజేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సహదేవ, సోము, రవితేజ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

డిఆర్‌డిఎ పీడీ తులసి

ప్రజాశక్తి- యాదమరి: మహిళలు అన్నిరంగాలలో నైపుణ్యాలు సాధించి అభివద్ధి చెందాలని డిఆర్‌డిఏ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ తులసి పేర్కొన్నారు. బుధవారం మండల సమాఖ్య సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ తులసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన బ్యూటీషియన్ కోర్సు ముగింపు సందర్భంగా సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం ఏపీయం, కల్పలత మండల ఈసీ సభ్యులను అడిగి గ్రామ స్వయం సహాయక సంఘాల సభ్యులు వత్తి నైపుణ్యాలు పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పిడి మాట్లాడుతూ ప్రతి గ్రూపు నుంచి ఒకరు, ఇద్దరు సభ్యురాళ్ళను ఎంచుకొని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలని సూచించారు. ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడి నలుగురికి జీవనోపాధి కలిగించే విధంగా ఉండాలని సూచించారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండండి

జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కరోనా మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం ఆయన ప్రాథమి ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ కరోనా వైరస్‌పట్ల సోషియల్ మీడియాలో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అయితే అలాంటి వాటికి భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, వళ్లునొప్పులు వంటి సాధారణ లక్షణాలు మాత్రమే ఉంటుందని ఆపోహాలను నమ్మి ప్రాణాలపైకి తెచ్చుకోకండని వివరించారు. దేశంలో ప్రతిఒక్కరూ రెండు డోసులు వ్యాక్సిన్ వేసుకోవడం జరిగిందని, అలాగే ప్రతి ఆస్పత్రిలోను ఆక్సిజన్, అన్నిసౌకర్యాలతో కూడిన బెడ్లు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. వ్యాక్సిన్ వేసుకోని వారు తప్పకుండా వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ మాస్కులు, శానిటైజర్ వాడాలని, చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. అనంతరం కార్వేటినగరం, నగరి పీహెచ్సీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు.


రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ రవిరాజు

సబ్సిడీ గడ్డి కటింగ్ యంత్రాలు పంపిణీ



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండల కేంద్రమైన గంగాధర నెల్లూరు పశు వైద్య సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద బుధవారం పలువురు పాడి రైతులకు సబ్సిడీతో గడ్డి కటింగ్ యంత్రాలను ఎంపీపీ అనిత, సర్పంచ్ సుబ్రమణ్యం అధికారులతో కలిసి పంపిణీ చేశారు. గడ్డి కటింగ్ యంత్రం ఒక్కొక్కటి మొత్తం రూ.33,970లకుగాను సబ్సిడీ 13,588 మినహాయించి మిగిలిన మొత్తాన్ని రైతు వాటా కింద రూ.20,380లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇందులో మండలానికి 25యంత్రాలు, పాలసముద్రం మండలానికి 4 యంత్రాలు సబ్సిడీ ద్వారా మంజూరైనట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎట్టేరి, సిద్దేశ్వరకొండ పశువైద్య అధికారులు నాగాంజనేయులు, మాధవి, బుక్కాపట్నం సర్పంచ్ మునిరాజారెడ్డి, వైసీపీ నేత గోవింద్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

'మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం'

ప్రజాశక్తి- సోమల: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమల మండల పర్యటనలను విజయవంతం చేయడానికి అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సమీక్షలో ఎంపీపీ ఈశ్వరయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన సోమల సమావేశ మందిరంలో, మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు రైతు భరోసా కేంద్రంలో పలు పంచాయతీల ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 2023 జనవరి మాసంలో మంత్రి పర్యటన సోమల మండలంలో జరిగే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు నివేదికలను సిద్ధంగా ఉంచుకొని మంత్రి పల్లెబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలనలోకి తీసుకొని వాటిని సత్వర పరిష్కారం కోసం ప్రయత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బాషా మసూద్, సౌజన్య, సురేంద్రరెడ్డి, ఎంపీటీసీ కళ్యాణి, ఏఎంసీ మాజీ చైర్మన్లు నాగేశ్వరరావు, మోహన్, పలు శాఖల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల మేత స్థలాన్ని ఎవరికీ పట్టా ఇవ్వొద్దు

తహశీల్దార్‌కు గ్రామస్తుల విన్నపం



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: గారంపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న పశువుల మేత స్థలాన్ని ఎవరికి పట్టా ఇవ్వొద్దని గ్రామస్తులు తహశీల్దార్ ఇన్బనాధన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. పశువుల మేత స్థలాన్ని కొంతమంది వ్యక్తులు, మిలటరీ వారు పట్టా చేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు తమ దష్టికి వచ్చాయని తెలిపారు. గ్రామంలోని పశువులు, గొర్రెలు, మేకలు మేతకు గాను నానాఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి ఎన్నో సంవత్సరాలుగా పశువులమేత స్థలంగా ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. అయితే ఇప్పుడు ఆ స్థలంలో పట్టాలు ఇస్తే పశువుల మేతకు అవస్థలు తప్పవని, పశువుల పోషణ కష్టతరం అవుతుందని, కనుక ఎవరికి ఆ భూమి పట్టా ఇవ్వరాదని విన్నవించారు.

జగనన్న కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల జగనన్న లేఅవుట్లో ప్రజాప్రతినిధులు, విద్యుత్‌శాఖ, హౌసింగ్, వెలుగు సిబ్బంది కలిసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలలో గహనిర్మాణాలు చేపడుతున్న వారందరికీ గహవిద్యుత్ అవసరాల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, ఎంపిటిసి నాగభూషణం రెడ్డి, ఏపిఎం శివ, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నాణ్యమైన భోజనం పెట్టాలి : జడ్పీ సీఈఓ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మహాసముద్రం సచివాలయంతోపాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, వైస్సార్ క్లినిక్ హెల్త్ సెంటర్, గ్రామసచివాలయం, చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాభోధన సులభతరం నేర్చుకునే అందుకు పలు పథకాలను ప్రభుత్వం ప్రారంభించారని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనపు వంటగదిని తనిఖీ చేసి భోజనం రుచి చూశారు. రుచికరమైన భోజనంను విద్యార్థులకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైస్సార్ హెల్త్‌క్లినిక్ సెంటర్‌ను పరిశీలించారు. సెంటర్‌కు రోజుకు వైద్యం కొరకు ఎంతమంది ప్రజలు వస్తున్నారా లేదా, వారికి సక్రమమైన వైద్యం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యుల సూచించారు. గ్రామ సచివాలయమును సందర్శించి, పలు రికార్డులు, రిజిస్టర్‌లను తనిఖీ చేసి అందుబాటులో ఉన్న సిబ్బందితో ప్రజాసంక్షేమ పథకాలు, స్పందన, రోజువారీ గ్రీవెన్స్, నవరత్నాలు స్కీములపై సమీక్ష నిర్వహించారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించి, తడి, పొడిచెత్తను, కత్రిమ ఎరువును తయారీని పరిశీలించారు. ఎస్‌డబ్ల్యూపిసి సెంటర్‌లో పరిశుభ్రత లేకపోవడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌డబ్ల్యూపిసి సెంటర్ లోపల, ఆవరణంలో పిచ్చిమొక్కలను, వ్యర్థ పదార్థములను వెంటనే తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. క్లాప్ మిత్రలకు తెలిపిన వైస్సార్ రైతుభరోసా కేంద్రంను సందర్శించి, రైతుల కొరకు ఉంచిన ఎరువులను, క్రిమి సంహారక మందులను, పంట దిగుబడి ఎక్కువగా రావడానికి సలహాలు, సూచనలు తెలిపే పుస్తకాలను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్నపిల్లలతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ శరత్ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.


సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెడ్‌పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి: ఏపీడీ


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -పాలసముద్రం: మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల శాతం పెంచాలని ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ సిబ్బందికి ఎంపీడీవో విద్యావతి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీడీ సుబ్రమణ్యం మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని తెలిపారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ఎంటిఏపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతగా చేయాలని సూచించారు. మామిడి, మునగ, పండ్లతోటల పెంపకంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచించారు. ఏపీవో బాల, జేఈ అనూష, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

శ్మశాన స్థలం కోసం తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గౌనితిమ్మేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీలు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందించారు. గౌనితిమ్మేపల్లి గ్రామంలో దాదాపు 150 ఎస్సీ కుటుంబాలు నివాసముంటున్నాయి. అయితే వీరికి వేర్వేరుగా ఉండటంతో పాటు పలు సమస్యలు ఉన్నాయని, శ్మశాన స్థలాన్ని కేటాయించాలని కోరారు. మాజీ ఎంపిపి విమల లక్ష్మీనారాయణ, ఎల్లప్ప, గుర్రురాజా, మునిరత్నం, కన్నయ్య, సురేష్, రవికుమార్, కుమార్, మునస్వామి ఉన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాస్ విశ్వనాథ్

పెద్దపంజాణి: మండల ఎంపీడీఓగా శ్రీనివాస్ విశ్వనాథ్ బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు జిల్లాలో డిస్టిక్ ఎస్సీ కార్పొరేషన్లో పనిచేసినట్లు ఆయన తెలిపారు. ఎంపీడీవోగా మండల అభివద్ధికి కషి చేస్తానని, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు సహకరించాలని కోరారు.

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 20, 21వ వార్డులలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇంటింటికి కరపత్రాలను పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంతో పాటు నిర్వీర్యమైన వ్యవస్థలు, తుంగలో తొక్కిన హామీలపై ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. నాయకులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుధాకర్, మాబాష, లోకేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, హదయ రాజ్, అస్లాం, సురేంద్ర, సోము తదితరులు పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్‌కు భారత్ యూత్ అవార్డు

పుంగనూరు: చేపట్టిన సేవా కార్యక్రమాలు గుర్తించి భారత్ యూత్ అవార్డుకు రామచంద్ర యాదవ్ ఎంపికైనట్టు ఆర్‌సివై టీం సభ్యులు బుధవారం ఓప్రకటనలో తెలిపారు. భారత్ యూత్ అవార్డును రామచంద్ర యాదవ్ ఢిల్లీలో గురువారం అందుకోనున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాలలో చేపడుతున్న సామాజిక సేవాకార్యక్రమాలను చూసి ఈఅవార్డుకు ఎంపిక చేస్తారని వారు తెలిపారు. దేశంలో వివిధ రంగాలలో అందించిన సేవలను గుర్తించి భారత్ గౌరవ్ ఫౌండేషన్ వారు భారత్ యూత్ అవార్డుకు ఎంపిక చేస్తారని చెప్పారు. 2022 భారత్ యూత్ అవార్డ్ ప్రముఖ పారిశ్రామికవేత్త, బీసీ సంఘం నాయకునికి రావడం అందరూ సంతోషించదగ్గ విషయమన్నారు. న్యూఢిల్లీలోని జనపథ్‌లోని ఇంపీరియల్ హోటల్లో అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. రామచంద్ర యాదవ్‌కు ఈఅవార్డు రావడంతో పట్టణంలో పలువురు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని పోలీసు క్వార్టర్స్‌లో బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు కేర్‌వెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు సుప్రజ మాట్లాడుతూ పిల్లలకు సమాజంలో ఎలా ఉండాలనే అంశంపై అవగాహన నిర్వహించి ప్రోత్సహించారు. కేర్ వెల్ ఫౌండేషన్ కార్యదర్శి షేక్ జావేద్, తజిరియర్, రవికుమార్, మునిశంకర్, సభ్యులు సమీవుల్లా, ఖాదర్ బాషా, నగేష్, పాఠశాల సహాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

'పవర్‌బిఐ సాఫ్ట్‌వేర్' పై అవగాహన సదస్సు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో అలుమ్ని విద్యార్థులు (పూర్వ విద్యార్థులు) సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా చేస్తున్న యస్.యశస్వినీ (హెచ్.సి.యల్ కంపెనీ), వి.సాయి ఆదిత్యశర్మ (సిటియస్ కంపెనీ), జె.యమునా(ఈవైజిడియస్ కంపెనీ) ఆధ్వర్యంలో బుధవారం బి.టెక్ విద్యార్థులకు పవర్ బిఐ అనే సాఫ్ట్వేర్ టెక్నాలజీపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలకు చెందిన వివిధ బ్రాంచిల నుంచి 175 మంది విద్యార్థులు పాల్గొని పవర్ బిఐ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎక్సెల్ షీట్ ద్వారా డేటాని ఎలా అనాలసిస్ చేయాలో వాటి మెళకువలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఎంతో విలువైన సమచారాన్ని అందించారని అలుమ్ని అభ్యర్థుల సేవలను అభినందించారు. ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఎన్.పుష్పలత మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలను సాధించడానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తమ అనుభవాలను తెలపడానికి అనుమతిచ్చిన ఛైర్మన్ సి.గంగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలుమ్ని అసోసియేషన్ సెల్ కోఆర్డినేటర్ పి.రాజేష్ పాల్గొన్నారు.

రమాకాంతశర్మకు పిఆర్ జాతీయ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రజాసంబంధాల రంగంలో మూడు దశాబ్దాలపాటు సేవలందించిన సి.రమాకాంతశర్మకు "అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు పిఆర్ఎస్ఐ-2022" జాతీయ అవార్డు లభించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో జరిగిన 44వ జాతీయ పిఆర్ కాన్ఫరెన్స్‌లో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ పటేల్ చేతులమీదుగా రమాకాంతశర్మ ఈ అవార్డును అందుకున్నారు. ఇప్పటికే రమాకాంత శర్మ జాతీయ నాయకత్వ అవార్డు-2009, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు -2008, ఉగాది పురస్కారం-2009 అనే మూడు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్, ఉపాధ్యక్షుడు యుఎస్.శర్మ, సెక్రటరీ జనరల్ డాక్టర్ బాబ్జీ, పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ కె.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.చంద్రమోహన్, ఇతర కార్యవర్గసభ్యులు రమాకాంతశర్మను అభినందించారు.


అవార్డును అందుకుంటున్న రమాకాంతశర్మ